# నమస్తే తెలంగాణ

మన రాష్ట్రం మన పత్రిక

NAMASTE TELANGANA

PUBLISHED FROM HYDERABAD • KARIMNAGAR • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline

శనివారం SATURDAY 19.4.2025 | హైదరాబాద్ HYDERABAD | పేజీలు: 12+4 Pages: 12+4 | సంపుటి (Volume): 14 ‖ సంచిక (Issue): 314 ‖ వెల (Price) రూ.6.50 | షష్ఠి


శనివారం, సూర్యోదయం: 5-57, సూర్యాస్తమయం: 6-33. శ్రీ విశ్వావసు నామ సంవత్సరం ఉత్తరాయణం వసంత రుతువు చైత్ర మాసం కృష్ణ పక్షం తిథి: షష్ఠి సాయంత్రం 6-22 వరకు. నక్షత్రం: మూల ఉదయం 10-20 వరకు, తదుపరి పూర్వాషాఢ. వర్జ్యం: ఉదయం 8-35 నుంచి ఉదయం 10-19 వరకు, పునర్ వర్జ్యం: రాత్రి 8-30 నుంచి రాత్రి 10-12 వరకు. రాహుకాలం: ఉదయం 9-06 నుంచి ఉదయం 10-41 వరకు. దుర్ముహూర్తం: ఉదయం 5-58 నుంచి ఉదయం 6-48 వరకు. అమృతకాలం: లేదు.



## ఢిల్లీ పాలనకు తలొగ్గేదే లేదు

పార్టీలను చీల్చి ప్రభుత్వాల ఏర్పాటు ఇతర రాష్ట్రాల్లో చెల్లుతుందేమో.. తమిళనాడులో పనిచేయదు

కేంద్రానికి సీఎం స్టాలిన్ స్పష్టీకరణ › 7




కౌంట్‌డౌన్ 8

> మహిళల మనసులో తెలంగాణ భావనను పాదుకొల్పితే ఆ భావన కుటుంబానికి, సమాజానికి వ్యాపిస్తది. అది తరతరాలు తెలంగాణ సుభిక్షంగా, శ్రేయస్కరంగా ఉండేందుకు దోహదపడుతది. గ్రామం నుంచి రాష్ట్రం వరకు మహిళాశక్తి సిద్ధమైతే ఆ శక్తే తెలంగాణను నడిపిస్తది.
>
> - కేసీఆర్

# మహిళా సైన్యం.. సిద్ధం చేద్దాం



శుక్రవారం ఎర్రవల్లి నివాసంలో మహిళా ప్రతినిధులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, చిత్రంలో ఎమ్మెల్సీ కవిత, మాజీ ఎమ్మెల్యేలు జీవన్‌రెడ్డి, చంద్రావతి, కార్పొరేషన్ మాజీ చైర్‌పర్సన్ రజినీ సాయిచంద్, తెలంగాణ జాగృతి నాయకుడు నవీన్ ఆచారి తదితరులు

## తెలంగాణ అస్తిత్వ పతాకను శాశ్వతంగా నిలుపుదాం: కేసీఆర్

- మహిళలకు మనమే అస్త్రశస్త్రాలను అందించాలె
- వారిలో నాయకత్వ పటిమను పెంపొందించాలె
- రేపటి కోసం మహిళా సమాజాన్ని సన్నద్ధం చెయ్యాలె
- ఇది రాజకీయ పార్టీగా బీఆర్ఎస్‌పై గురుతర బాధ్యత
- ప్రతి మహిళలో తెలంగాణ భావనను పాదుకొల్పాలె
- అప్పుడే తెలంగాణ శ్రేయస్కరంగా, సుభిక్షంగా ఉంటది
- అన్ని వర్గాల మహిళలను భాగస్వామ్యం చెయ్యాలె
- వచ్చే నెలలో విస్తృత స్థాయి సమావేశం నిర్వహిస్తం
- బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్
- ఎర్రవల్లిలో ఉమ్మడి వరంగల్ జిల్లా నేతలు, ఎమ్మెల్సీ కవిత నేతృత్వంలో మహిళా ప్రతినిధులతో సమావేశం

హైదరాబాద్, ఏప్రిల్ 18 (నమస్తే తెలంగాణ) : రేపటి తెలంగాణ కోసం మహిళా నాయకత్వాన్ని సిద్ధం చేద్దామని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పిలుపునిచ్చారు. మహిళల్లో నాయకత్వ పటిమను పెంపొందించి.. తెలంగాణ భవిష్యత్తు తరాలు సుభిక్షంగా ఉండేలా అవసరమైన చర్యలు తీసుకునే గురుతర పాత్ర పోషించేందుకు బీఆర్ఎస్ సిద్ధం కావాలని చెప్పారు. ఇంటర్ విద్యార్థిని స్థాయి నుంచి సమాజంలోని అన్ని రంగాలు, అన్నివర్గాలకు చెందిన మహిళలతో వచ్చే నెలలో తెలంగాణ భవన్‌లో విస్తృత స్థాయి సమావేశం నిర్వహిస్తామని వెల్లడించారు. ఈ నెల 27న హనుమకొండ జిల్లా ఎల్కతుర్తిలో జరిగే పార్టీ రజతోత్సవ సభ తర్వాత రాష్ట్రంలోని విద్యార్థులు, వివిధ రంగాల మహిళలను సమీకరించి వారిలో సమరశీలత, చైతన్యాన్ని పాదుకొల్పి తద్వారా › 2వ పేజీలో

---

## అక్కడ గడబిడ.. ఇక్కడ గప్‌చుప్

### 'సెంట్రల్' సైలెన్స్!

### కేంద్రం మౌనం వెనుక మర్మమేమిటి?

- కేంద్రం పరిధిలోని హెచ్‌సీయూలో కాంగ్రెస్ సర్కారు విధ్వంసం
- 'కంచ'లో హరితహననం జరిగినా కిమ్మనని మోదీ సర్కారు
- అటవీ, వన్యప్రాణి, ఆర్థిక ఉల్లంఘనలకు పాల్పడినా సైలెంట్
- సాక్షాత్తూ సుప్రీంకోర్టు సుమోటోగా స్వీకరించినా గప్‌చుప్
- ఇంప్లీడ్ అవ్వాల్సిన చోట నిమ్మకునీరెత్తినట్టు బీజేపీ సర్కారు
- చిన్న కేసుల్లో వాయువేగంతో స్పందిస్తున్న ఈడీ, సీబీఐ
- కర్ణాటకలో కుక్క, తమిళ నాడులో ఇసుక కేసులపై దూకుడు
- ఆర్థిక దోపిడీ యత్నాలు జరిగాయని సీఈసీ చెప్పినా 'నో' యాక్షన్



హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ.. కేంద్ర మానవ వనరుల మంత్రిత్వశాఖ పరిధిలోనిది. అటవీశాఖ కూడా కేంద్ర పర్యావరణ మంత్రిత్వ శాఖ ఆధీనంలోనిదే! అలాంటి హెచ్‌సీయూలో హరిత హననంపై కేంద్రం మౌనంగానే ఉండిపోయింది. 20 రోజులపాటు విద్యార్థుల ఆందోళనలు, పోలీసుల నిర్బంధకాండ, లాఠీచార్జీలు జరిగినా మోదీ సర్కారు నుంచి స్పందన లేదు. తెలంగాణలోని కాంగ్రెస్ సర్కార్ అడవులను నరికేస్తున్నదంటూ హర్యానా పర్యటనలో ఒక్క మాటతోనే ప్రధాని సరిపెట్టారు. ఏకంగా దేశ సర్వోన్నత న్యాయస్థానమే సుమోటోగా కేసును విచారిస్తున్నా.. దాంట్లోనూ కేంద్రం ఇంప్లీడ్ కాలేదు.

ఎందుకా మౌనం? ఏమా కారణం?

ప్రత్యర్థి పార్టీలు అధికారంలో ఉన్నచోట చిన్నాచితకా అంశాలపైనా దర్యాప్తు సంస్థల్ని ప్రయోగించడం మోదీ సర్కార్‌కు కొత్తేమీ కాదు. కాళేశ్వరం ప్రాజెక్టులోని ఒక బరాజ్‌లో ఒక్క పిల్లర్ కుంగిపోతే.. వెనువెంటనే విచారణ కోసం ఎన్డీఎస్‌ఏను రంగంలోకి దింపింది. ఈడీ, సీబీఐ, విజిలెన్స్.. ఇలా దర్యాప్తు సంస్థలను బీజేపీ ప్రభుత్వం దాపరికమేమీ లేకుండా తన రాజకీయ ప్రత్యర్థుల మీదకు ప్రయోగించింది. మరి, 400 ఎకరాలను తాకట్టు పెట్టి రూ.పదివేల కోట్లు సేకరించడంలో ఆర్థికమోసం జరిగినట్టు ఆధారాలున్నా కేంద్రం నుంచి ఉలూకూ పలుకూ లేదు.

ఏమిటీ మాయ? ఏందా మర్మం? › 6

### కుమ్మక్కయ్యారా? విచారణ చేస్తరా?



- కంచ భూముల్లో కాంగ్రెస్ విధ్వంసాన్ని కేంద్రం ఆపాలి
- రాష్ట్ర ప్రభుత్వ అక్రమాలపై విచారణ చేయాలి
- లేదంటే రెండు పార్టీలు కుమ్మక్కైనట్టే భావిస్తం
- ప్రధాని మోదీకి మాజీ మంత్రి కేటీఆర్ డిమాండ్
- 'హెరాల్డ్'పై రేవంత్ మౌనం వెనుక మర్మమేంటని ప్రశ్న

› 6

### కాంగ్రెస్ సర్కారుకు తానా తందానా!

- ఇష్యూ ఏదైనా రేవంత్‌కు వంతపాడుతున్న బీజేపీ ఎంపీ!
- ఆయన వ్యవహార శైలిపై సొంత పార్టీ సీనియర్ల అసహనం
- అవసరం లేకున్నా బీఆర్ఎస్‌పై అక్కసు, ఆరోపణలు › 6



ములుగు రోడ్‌షోలో శిశువు మృతదేహాన్ని చూపిస్తున్న బాధిత కుటుంబసభ్యులను పట్టించుకోకుండా ముందుకుసాగుతున్న మంత్రులు పొంగులేటి, సీతక్క

## పసి ప్రాణమా.. పోనీ..!

### ఓ తల్లి రోదన మధ్యే మంత్రుల రోడ్‌షో!

- ప్రభుత్వ వైద్యుల నిర్లక్ష్యం.. కాన్పు వేళ శిశువు మృతి
- న్యాయం చేయాలంటూ బాధిత కుటుంబం రాస్తారోకో
- అదే రహదారిపై మంత్రులు పొంగులేటి, సీతక్క ర్యాలీ
- నిరసన తెలుపుతున్న వారిని లాగి పారేసిన పోలీసులు
- మృతశిశువును కుటుంబం పైకెత్తి చూపినా ఆగని రోడ్‌షో
- ఆమె రోదన పట్టించుకోకుండా ముందుకుసాగిన మంత్రులు

› 8

'ప్రజాపాలన' గిడసబారిందా? స్పందన, స్పర్శజ్ఞానం లేనిస్థితికి సర్కారు దిగజారిందా? పసిగుడ్డు శవం.. ఓ తల్లి రోదన.. ఓ కుటుంబం ఆవేదన.. కండ్ల ముందు కనిపిస్తున్నా కదలిక లేదా? కనికరం రాలేదా? ప్రచారయావలో పడి.. ప్రజల గోడును వదిలేశారా? మానవీయత మరిచి.. సంకుచిత రాజకీయాల చుట్టూ ప్రభుత్వ పెద్దలు పరిభ్రమిస్తున్నరా? ములుగులో మంత్రుల రోడ్‌షోలో కనిపించిన హృదయ విదారక దృశ్యమిది!

'ప్రభుత్వ' దవాఖానలో.. వైద్యుల నిర్లక్ష్యంతో శిశువు మృతిచెందింది. ఇబ్బందిగా ఉన్నదని చెప్తున్నా వినకుండా కాన్పు చేయడం వల్లే బిడ్డ చనిపోయాడని ఆ కుటుంబం ఆందోళనకు దిగింది. రోడ్డుపై బైఠాయించింది. అదే రహదారిలో మంత్రులు పొంగులేటి, సీతక్క రోడ్‌షో చేస్తూ వచ్చారు. బిడ్డను చంపేశారని, తమకు న్యాయం చేయాలని ఆ కుటుంబం పసిగుడ్డు మృతదేహాన్ని పైకెత్తి చూపుతూ నిలబడింది. ఓపెన్ టాప్ వాహనంలో అభివాదం చేస్తూ వచ్చిన మంత్రులు.. శిశువు శవం కనిపించినా ఆగలేదు. పిలిచి ఏమైందని అడగలేదు. నినాదాలు, మైకు రొదల మధ్య ఆ పేద కుటుంబం రోదన ఒంటరిగా మిగిలిపోయింది.

---



### వీసా రద్దయిన విద్యార్థుల్లో 50% మంది భారతీయులే


- వర్క్ పర్మిట్లు ఉన్నా ఎఫ్-1 వీసాల రద్దు
- మరోవైపు వీసా స్లాట్లు అదృశ్యం! › 7
- ఆందోళనలో భారతీయ విద్యార్థులు

**ఇప్పటికి రాలిన మట్టిపూలు 477**

### పంట దిగుబడి రాలేదని రైతు ఆత్మహత్య

నిర్మల్ జిల్లా ఉమ్రి(కే)లో విషాదం › 5

## జలమండలిపై 'మేఘా' భారం!



- ఏఎమ్మార్పీ సిస్టర్న్ మరమ్మతులకు నీటిపారుదల శాఖ సిద్ధం
- హైదరాబాద్ తాగునీటికి ప్రత్యామ్నాయం చూడాలని సూచన
- రూ.160 కోట్లతో ఐదో మోటరు ఏర్పాటుకు సర్కారు నిర్ణయం
- జలమండలి నిధులతోనే పనులు చేయనున్న ఇరిగేషన్ శాఖ

### మరో ఏడాది వరకూ సుంకిశాల పథకం అనుమానమే

మూలిగే నక్కపై మరో తాటిపండు పడింది! ఇప్పటికే వేల కోట్ల ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయిన జలమండలిపై తాగునీటి పథకాల రుణ భారం మోయలేనిదిగా మారింది. ఈ నేపథ్యంలో తాజాగా మరో పిడుగులాంటి భారం పడేందుకు రంగం సిద్ధమైంది. మహానగరానికి నిరంతర తాగునీటి కోసం రూ.2 వేల కోట్లకు పైగా వెచ్చించి చేపట్టిన సుంకిశాల పథకం నిర్మాణ సంస్థ మేఘా నిర్వాకంతో కుప్పకూలింది కదా.. ఆ జాప్యానికి మూల్యంగా జలమండలిపై దాదాపు రూ.160 కోట్లకు పైగా భారం పడుతున్నది.

హైదరాబాద్ సిటీబ్యూరో ప్రధాన ప్రతినిధి, ఏప్రిల్ 18 (నమస్తే తెలంగాణ): నగరానికి కృష్ణాజలాలను సరఫరా చేసేందుకు ముడినీటిని సేకరించే నల్లగొండ జిల్లాలోని ఎలిమినేటి మాధవరెడ్డి ప్రాజెక్టు (ఏఎమ్మార్పీ)లోని సిస్టర్న్ (చిన్న రిజర్వాయర్) వద్ద లీకేజీలు పెరగడంతో మరమ్మతులు చేపట్టాలని నీటిపారుదల శాఖ నిర్ణయించింది. మూడు లక్షల ఎకరాలకు పైగా ఆయకట్టు ఆధారపడి ఉన్నందున రానున్న వర్షాకాలం పంటల పెరగడంతో మరమ్మతులు చేపట్టాలని నీటిపారుదల శాఖ నిర్ణయించింది. మూడు లక్షల ఎకరాలకు పైగా ఆయకట్టు ఆధారపడి ఉన్నందున రానున్న వర్షాకాలం పంటల సీజన్‌లోగా సిస్టర్న్‌ను సిద్ధం చేయాల్సి ఉన్నందున హైదరాబాద్ తాగునీటికి ప్రత్యామ్నాయాన్ని చేసుకోవాలని జలమండలికి సూచించింది. మరి.. శాశ్వత ప్రత్యామ్నాయమైన సుంకిశాల పథకం మరో ఏడాదికీ అందుబాటులోకి వచ్చే అవకాశాలు కనిపించకపోవడంతో ఏఎమ్మార్పీలో ఐదో మోటరు భారాన్ని మోయడం అనివార్యంగా మారింది. అటు సుంకిశాల జాప్యంతో అంచనా వ్యయాన్ని పెంచి › 8వ పేజీలో

## తులం బంగారం సాధ్యం కాదు

- ప్రభుత్వ ఉద్యోగుల జీతాలకూ ఇబ్బంది
- ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు



కొత్తగూడెం అర్బన్, ఏప్రిల్ 18 : పేదింటి యువతులకు రూ.1,00,116తోపాటు అదనంగా తులం బంగారం ఇస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు హామీ ఇచ్చిందని, ప్రస్తుత రాష్ట్ర ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా తులం బంగారం ఇప్పట్లో ఇవ్వడం సాధ్యం కాకపోవచ్చని కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు పేర్కొన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం క్లబ్‌లో కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమం శుక్రవారం జరిగింది. ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉద్యోగులకు జీతాలు ఇవ్వడం కూడా ప్రభుత్వానికి › 3వ పేజీలో

---


NECC NATIONAL EGG CO-ORDINATION COMMITTEE | Vencobb CHICKEN | Suggested Today's Eggs & Broiler Chicken Hyderabad Zone Rates

| | | |
|---|---|---|
| 12 Eggs Retail Rate ₹ 60 | Ex Farm Live Bird kg 120 | Dressed with Skin kg 206 |
| | Retail Live Bird kg 142 | Skin Less kg 234 |

Conditions Apply

Issued in the interest of consumers


## 'గిగ్' బిల్.. గో బ్యాక్!

- రాహుల్‌గాంధీ మెప్పుకోసమే ముసాయిదా బిల్లు
- మ్యానిఫెస్టో హామీలు లేకపోవడాన్ని వ్యతిరేకిస్తున్నాం
- ఆటోడ్రైవర్ల ఆత్మహత్యలపై సీఎం స్పందించరెందుకు?
- తెలంగాణ ప్రైవేట్ ట్రాన్స్‌పోర్ట్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు, కాంగ్రెస్ నాయకుడు దయానంద్ ఫైర్

ఈనెల 22న ఇందిరాపార్కు వద్ద ధర్నాకు గిగ్‌వర్కర్లు సన్నద్ధం › 3

## అకాల వర్షం.. అతలాకుతలం

- రాష్ట్రంలో పలుచోట్ల వడగండ్ల వాన
- నేలరాలిన వడ్లు, మామిడికాయలు
- కొనుగోలు కేంద్రాల్లో తడిసిన ధాన్యం
- తీవ్రంగా నష్టపోయిన అన్నదాతలు
- పిడుగుపాటుకు 40 గొర్రెలు మృతి

కొనుగోలు కేంద్రంలో పిడుగుపాటు.. 9 మంది రైతులకు గాయాలు › 5

## గ్రూప్-1ను రద్దు చేయాల్సిందే




- పోస్టులను అమ్ముకున్నారు! › 3
- మళ్లీ పరీక్షలు నిర్వహించాలి
- జీవో 55ను అమలు చేయాలి
- కాంగ్రెస్‌పై నమ్మకం పోయింది
- భగ్గుమన్న గ్రూప్-1 అభ్యర్థులు
- దద్దరిల్లిన ఇందిరాపార్క్ ధర్నాచౌక్